# 18

# హెబ్రీయులకు: ప్రోత్సాహపు వాక్యము

### శీర్షిక

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక దాని పొందినవారి పేరట పిలువబడింది. "హెబ్రీయులకు" హెబ్రీ భాష మాట్లాడే క్రైస్తవులకు, అంటే యూదుల్లోనుండి క్రైస్తవులైనవారికి. యూదా మత సంబంధమైన పూర్వ చరిత్రగలవారికి యిది వ్రాయబడినట్టు వ్రాయబడిన సందేశం తెలియజేస్తుంది.

### పూర్వ చరిత్ర

ఈ పుస్తకపు రచయిత ఎవరనేది రచయిత గుర్తింపజేసికోనందున దీన్ని ఎవరు వ్రాశారు అనేదానిమీద చెప్పుకోదగినంత వివాదముంది. లూకా, తిమోతి, అపొల్లో, బర్నబా, సీల, అకుల మరియు ప్రిస్కిల్ల లేక యితరులు దీనికి సాధ్యమైన రచయితల్లో ఒకరైయున్నట్టు సిద్ధాంతాలు అనేకాలు బయలువెళ్లాయి, కాని వీటిలో దేనికిని చారిత్రక రుజువు లేదు. పౌలు ఈ ఉత్తరం వ్రాసినట్టు బలీయమైన పారంపర్యం ఉంది. ఆది పండితుల్లో ఒకడైన ఆరిజేన్ హెబ్రీయులకు వ్రాసిన పత్రిక ఎవరు వ్రాశారో "దేవునికే నిశ్చయంగా తెలుసు" అన్నట్టు తరచుగా కోట్ చేయబడింది. అయితే దాని రచయిత పౌలు అనే సందేహం తనకు లేదని తోటి క్రైస్తవునికి వ్రాసిన ఉత్తరంలో సూచించినట్టు చెప్తుతారు. పౌలుకు లేఖకుడుగా ఎవరు పని చేశారు అనేదానితో అతని ప్రఖ్యాతిగాంచిన రిమార్కు సంబంధించింది. పౌలుకు గుర్తు చేసే అనేక సంగతులు ఈ పత్రికలో ఉండగా, పౌలు రచనా విధానానికి వ్యత్యాసమైన సంగతులు కూడా అనేకాలున్నాయి. దీన్ని పౌలుగాని, లేక అతని సన్నిహితుడుగాని వ్రాసే అవకాశాలున్నా, ఈ విషయంలో ఎవడు మౌఢ్యంగా ఉండనవసరం లేదు. పరిశుద్ధాత్మ దీని నిజమైన గ్రంథకర్త అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

ప్రతి స్థలంలో ఉన్న యూదుల్లోనున్న క్రైస్తవులందరికి యిది అడ్రస్ చేయబడలేదు, రచయితకు వ్యక్తిగతంగా తెలిసిన ఒక క్రైస్తవుల గుంపుకు వ్రాయబడింది (13:18, 19). స్థానిక సంఘంలోనే ఈ ప్రజలు కొద్ది భాగమైయుండవచ్చు (13:17, 24). వారు కొద్ది కాలంగా క్రైస్తవులైయున్నారు (5:12; 10:32). వారు తమ క్రైస్తవ జీవితాన్ని ఉత్సాహంగా ఆరంభించారు (6:10; 10:33, 34); వారు శ్రమలను కూడ సహించారు (10:31, 32). అయినా, వారు నిరాశకు గురయ్యారు. వారు ఆరాధనకు దూరమౌతున్నారు (హెబ్రీయులకు 10:25). వారు భ్రష్టత్వానికి దిగజారే అపాయంలో ఉన్నారు (2:1నుండి.;

6:1–6; 10:26–31). తిరిగి యూదా మతానికి వెళ్ల జూస్తున్నట్టు దీని రీజనింగ్ లైన్ కన్పిస్తుంది.

ఈ రచన యొక్క కీలక పదం "శ్రేష్ఠమైన." ఈ పదం 12 లేక 13 సార్లు ఉపయోగింపబడింది. యూదా మతంలో కంటే క్రైస్తవ్యంలో సమస్తం నిశ్చయంగా శ్రేష్ఠమైయుందని రచయిత నొక్కి చెప్తుతాడు. దీని రచనా విధానం వ్రాయబడిన ప్రసంగం లాంటిది. మారి మారి చేసేవాదం అభ్యాస సంబంధమైన హెచ్చరికతో కూడియుంటుంది. (అవుట్‌లైన్ చూడు). తన ప్రయాస అంతా "ఈ హెచ్చరిక మాటను" సహించుదని అంటున్నాడు (13:22). "హెచ్చరిక" అనేది సంయుక్త గ్రీకు పదంనుండి వచ్చింది – "ప్రక్కకు పిలుచుట" అని అక్షరార్థం. "హెచ్చరించుట," "బతిమాలుట," "ఆదరించుట" అని వివిధములుగా తర్జుమా చేయబడింది. "ప్రోత్సహించు" అనేది సంతోషకరమైన రాజీయైయుంది. ఇందులో హెచ్చరిక ఆదరణ అనే ఆలోచనలు మిళితమైయున్నాయి. హెబ్రీయులకు "ప్రోత్సాహపు మాటయై" ఉంది.

దీని రచనా కాలంలో యూదుల బలుల విధానం కొనసాగుతున్నట్టుంది (9:6–10; 13:10). ఈ రచన యెరూషలేము దేవాలయపు నాశనానికి ముందు వ్రాయబడి నట్టుంది. క్రీ.శ. 70.

ఈ పుస్తకం యొక్క వాదములను సంపూర్ణంగా గ్రహించాలంటే, లేవీయ, సంఖ్యా, నిర్గమకాండాల్లో అవుట్‌లైన్ చేయబడిన యూదుల విధానాన్ని గూర్చిన ప్రాథమిక జ్ఞానం అవసరమైయుంటుంది.

**అవుట్‌లైన్**

I. వాదం: క్రీస్తు ప్రవక్తలకంటెను, దేవదూతలకంటెను శ్రేష్ఠుడు (1).

II. హెచ్చరిక (2:1–4).

III. వాదం: క్రీస్తు దేవదూతలకంటెను, మోషేకంటెను శ్రేష్ఠుడు (2:5–3:6).

IV. హెచ్చరిక (3:7–4:16).

V. వాదం: క్రీస్తుకు శ్రేష్ఠమైన యాజక ధర్మముంది (5:1–10) భాగం 1.

VI. హెచ్చరిక (5:11–6:20).

VII. వాదం: క్రీస్తుకు శ్రేష్ఠమైన యాజక ధర్మము (7:1–10:18) భాగం 2.

VIII. హెచ్చరిక (10:19–13:25).

### హెబ్రీయులకు వ్రాసిన పత్రికనుండి పాఠాలు

మనలో ఎక్కువ మందికి యూదుల పూర్వ చరిత్ర లేకపోయినా, మన పూర్వపు జీవిత విధానాలకు వెళ్లేలా శోధింపబడినవారమై నిరాశచెందవచ్చు. మనకందరికి యిందులో శక్తివంతమైన సందేశముంది: క్రీస్తుకంటె శ్రేష్ఠమైనదాన్ని యివ్వడానికి లోకానికి ఏమీలేదు!

క్రీస్తును మన ప్రధాన యాజకునిగా చిత్రించిన క్రొత్త నిబంధన రచన యిదే. ఈ రచనలో ఆయన "ప్రధాన యాజకుడని" పదిసార్లును, మిగిలినసార్లు "యాజకుడని" చిత్రించబడ్డాడు. కీలక వచనాలు 4:14–16. క్రీస్తు ప్రభువు మన ప్రధాన యాజకుడై ఉన్నందున, దేవుని సింహాసనము చెంతకు మనం ధైర్యంతో వెళ్లగలం!

ఈ పత్రికను మనం చదువుతుండగా, ప్రత్యేకించి 8–10 అధ్యాయాలలో పాత, క్రొత్త నిబంధనలకు మధ్యగల తారతమ్యాన్ని నిలకడగా గమనించు. మతపరమైన తమ అభ్యాసాలకొరకు ఎవరైనా పాత నిబంధన క్రిందికి ఎందుకు వెళ్లాలి?

ఈ రచనను పొందినవారి ప్రాథమిక సమస్య 5:11–14లో సూటిగా సూచించబడింది. "హెచ్చరిక" భాగాలన్నీ ప్రథమ పురుషలోనే ఉన్నాయి, కాని ఈ భాగమైతే నేరుగా మధ్యమ పురుషలో ఉన్నాయి: "మీరు వినుటకు మందులైయున్నందున ..." (11 వ.). ఈ క్రైస్తవులు ఆత్మ సంబంధంగా అభివృద్ధి చెందుటలో లోపించారు; వారు క్రీస్తునందు ఎదుగుటలో తప్పిపోయారు. క్రైస్తవులైన తరువాత సంవత్సరాల తరబడి మనలో ఎందరు యింకను ఆత్మ సంబంధమైన శిశువులుగా ఉన్నారు?

---

## మన ఆత్మలకు లంగరు (హెబ్రీయులకు 6:9-20)

ఏ భయంకరమైన సంగతులు వారికి సంభవించే అవకాశముందో రచయిత వారికి చూపిన పిమ్మట (6:1–8), అతడు వారితో యిలా అన్నట్టున్నాడు, "మా కింకా మీ మీద నమ్మకం ఉంది" (6:9). రక్షింపబడడానికి ఏవి అవసరమైయుంటాయి? వారు నిరీక్షణను గట్టిగా పట్టుకోవాలి. నిరీక్షణ అంత ప్రాముఖ్యమైనది! "కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును" (1 కొరింథీయులకు 13:13). 6:19లో అది "మన ఆత్మలకు లంగరు" అని పిలువబడింది. అది మనకు *భద్రతనిస్తుంది.* మనం నిరీక్షణ కలిగియుండేదెలా? మన మూల వాక్యము మన నిరీక్షణకు పలు మూలాలను యిస్తుంది.

I. దేవుని స్వభావమును బట్టి మనం నిరీక్షణ కలిగియుండగలం (6:10ఎ).
   A. దేవుడు అన్యాయస్థుడు కాడు.
   B. దేవుడు మరచిపోడు. నరులుగా మనం మరచిపోతాం, దేవుడు మరువడు.

II. మనం మన అతి శ్రేష్ఠమైనదాన్ని చేస్తున్నాం గనుక మనం నిరీక్షణ కలిగియుండగలం (6:10బి, 11, 12ఎ).

A. ఆయన పట్ల మనం చేసిన పనిని దేవుడు మరచిపోడు.

B. శ్రద్ధగా మనం ఆయనను సేవించినట్టయితే, "మనం సంపూర్ణ నిశ్చయతతో నిరీక్షించవచ్చు"!

III. గతంలో తన చిత్తాన్ని జరిగించినవారిని దేవుడు దీవించినందున, మనం నిరీక్షణ కలిగియుండగలం (6:12బి–15).

A. గతంలో విశ్వసించి సహించినవారిని దేవుడు దీవించాడు (11వ అధ్యాయం).

B. ఉదాహరణకు, అబ్రాహామును ఆలోచించు. తనకు నిరీక్షణ ఉన్నందుననే అబ్రాహాము సహించాడు; దేవుడు ఏమి చెప్పాడో దాన్ని జరిగిస్తాడని అతడు నిజంగా నమ్మాడు. చివరకు అన్ని వాగ్దానాలు నెరవేర్చబడ్డాయి!

IV. దేవుడు అబద్ధమాడజాలనివాడు గనుక మనం నిరీక్షణ కలిగి యుండవచ్చు (6:16–18).

A. దేవుడు తన తోడని ప్రమాణం చేశాడు (6:13; ఆదికాండము 22:16); ఈ భావన యిక్కడ వివరించబడింది.

B. దేవుడు ఒక వాగ్దానం చేస్తే, దానిపై నీవు నీ ప్రాణాన్ని దారబోయవచ్చు!

V. యేసునందు మనం విశ్వాసం ఉంచగలం (6:18బి–20).

A. నిరీక్షణకు లంగరు ఎక్కడ ఉందో గమనించు: "తెర లోపల" అంటే పరలోకంలో (19 వ.)!

B. ఆ లంగరును భద్రం చేయడానికి పరలోకంలో ఎవరున్నారు: యేసు (20 వ.). "ప్రజల పాపములకు పరిహారము కలుగుటకు దేవుని సంబంధమైన కార్యములలో కనికరమును నమ్మకమునగు ప్రధాన యాజకుడుగా" ఆయన పని చేస్తారు (2:17; 2:18 చూడు). 4:14–16లో మనం యిలా చెప్పబడ్డాం: "ఆకాశమండలముగుండ వెళ్లిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధాన యాజకుడు మనకు ఉన్నాడు గనుక మనము ఒప్పుకొనినదానిని గట్టిగా చేపట్టుదము. మన ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను. గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము."

ముగింపు

"మనకు బలమైన ధైర్యము కలుగునట్లు ... ఈ నిరీక్షణ నిశ్చలమును, స్థిరమునై, మన ఆత్మకు లంగరువలెనుండి తెరలోపల ప్రవేశించుచున్నది ..." (6:18, 19). "స్థిరమును, నిశ్చలమునైన" లంగరు నీ ఆత్మకు ఉందా? "విశ్వాసము విధేయతల" ద్వారా నీవు శరణాగతుడవైనావా?